'సహకార' సర్వసభ్య సమావేశం రసాభాస

- గత సీఈవో చేసిన అవకతవకలపై రైతుల ఆగ్రహం
- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- రైతు సంఘం మండలాధ్యక్షుడు పెంటయ్య


మాట్లాడుతున్న రైతు సంఘం మండలాధ్యక్షుడు పెంటయ్య

చందుర్తి, మార్చి 28 : చదుర్తి వ్యవసాయ పరపతి సహకార సంఘం (ప్యాక్స్) సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది. శుక్రవారం కార్యాలయ ఆవరణలో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై వాడీవేడీ చర్చ జరిగింది. కాగా, గత సీఈవో గంగారెడ్డి అవకతవకలపై రైతులు ప్రశ్నలు లేవనెత్తారు. గత సీఈవో అవకతవకలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య పాలకవర్గ సభ్యులను కోరారు. 51 ఎంక్వయిరీ పేరుతో జాప్యం చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అనంతపల్లికి చెందిన రైతు గసికంటి మల్లయ్య మాట్లాడుతూ, లోన్ చెల్లింపు డబ్బులను నమోదు చేయకుండా గత సీఈవో అవినీతికి పాల్పడ్డారని, దీంతో రెండు లక్షల రుణమాఫీ జాబితాలో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డైరెక్టర్ అంచె శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్యాక్స్ ద్వారా నిర్వహించేందుకు పాలకవర్గం ఆమోద తీర్మానం చేసి, పైఅధికారుల దృష్టికి చేరవేయాలన్నారు. రుణమాఫీ పలు అంశాలపై తీర్మానాలు చేయగా, రైతులను ఉద్దేశించి మాట్లాడిన చైర్మన్ శ్రీనివాస్ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి సీఈవో శ్రీవర్ధన్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలి

ఎస్పీ మహేశ్ బీ గితె

రుద్రంగి చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ మహేశ్ బీ.గితె

రుద్రంగి, మార్చి 28 : ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ మహేశ్ బీ గితె ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్, జిల్లా సరిహద్దు చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని తీరు, స్టేషన్‌లో నమోదవుతున్న కేసులు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు తరుచూ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ప్రజలకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, బెట్టింగ్ యాప్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘాపెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

చందుర్తి, మార్చ్ 28: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేశ్ బీ. గితె ఆదేశించారు. చందుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం లింగంపేట గ్రామ శివారులోని పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని సందర్శించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

పరామర్శించిన చల్మెడ లక్ష్మీనర్సింహారావు

బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

వేములవాడ రూరల్, మార్చి 28: మండలంలోని ఎదురుగట్ల గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్ తల్లి ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి, సంతాపం ప్రకటించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధక్షుడు రవి, మాజీ సర్పంచ్ తిరుపతి, బాల్‌రెడ్డి, మహేశ్, పొన్నం ప్రశాంత్, మైసయ్య, కొమురయ్య, లచ్చిరెడ్డి, నరేశ్ తదితరులు ఉన్నారు.

ఆడిటింగ్‌కు సిద్ధంగా ఉండాలి

ఎల్లారెడ్డిపేట, మార్చి 28: ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున సంఘాల పుస్తకాల్లో అన్ని వివరాలు నమోదు చేసి, ఆడిటింగ్‌కు సిద్ధంగా ఉండాలని డీపీఎం పద్మయ్య గ్రామీణ సమాఖ్య ప్రతినిధులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్త్రీశక్తి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సాధికారతకు వీవో ఏలు స్వయం సహాయక గ్రూపు మహిళలకు అవగాహన కల్పించాలని ఏపీఎం మల్లేశం పిలుపునిచ్చారు. అలాగే మహిళలకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా లాంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏపీఎం మల్లేశం, మండల సమాఖ్య అధ్యక్షురాలు బైరి జ్యోతి, సీసీలు ఉన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE AT KARIMNAGAR
O.S. No. 25 OF 2019
BETWEEN:
Smt. Syeda Azgari Begum and 7 others ...Plaintiffs
AND
Vasalamarri Rajender and 49 others ...Defendants
To,
D-35. Thippavaram Balakrishna, S/o. Rangaiah, aged about 37 years, Occ: Police Constable, R/o H.No. 1-34, Kancherla Village of Veernapally Mandal of Rajanna Sircilla District.
Whereas the plaintiffs have filed the suit for declaration of title and possession and mandatory injunction in respect of the suit land bearing survey no. 836/C Admeasuring Ac.2-10 gts situated at Kothirampur locality of Karimnagar against you and others
Therefore you are hereby directed to appear in person or through a pleader on 11-04-2025 at 10-30 AM. In default the matter will be heard and determined in your absence.
//By order of the Court//
Sd/- **M. RAMAKRISHNA CHARY**
Advocate for the Plaintiffs
Karimnagar

ఏఈ రమేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

సెస్ ఆఫీస్ ఎదుట గ్రామస్తుల నిరసన

వీర్నపల్లి, మార్చి 28 : విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో కనెక్షన్ తొలగించిన సెస్ అధికారుల తీరుపై గ్రామస్తులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని అడవి పదిరలో గతంలో ఓ అధికారి తప్పిదంతో విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని, ఆ సమస్యను పరిష్కరిస్తామని, అధికారులు హామీ ఇచ్చి, మరిచారని వాపోయారు. సదరు అధికారిని సస్పెండ్ చేసి, చేతులు దులుపుకున్నారే తప్పా సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పుడు కరెంటు కనెక్షన్ ఎట్లా తొలగిస్తారంటూ, సెస్ ఏఈ రమేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల నాయకుడు మల్లారపు అరుణ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్‌కుమార్ గ్రామస్తులతో కలిసి ఆందోళన చేశారు. దీంతో అధికారులు స్పందించి గ్రామంలో తొలగించిన విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, మార్చి 28 : గొల్లపల్లికి చెందిన నలుగురు లబ్ధిదారులకు, దుమాలలో ఇద్దరికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం అందజేశారు. గొల్లపల్లిలో నల్గురికి రూ. 51 వేలు, దుమాలలో ఇద్దరికి రూ. 34 వేలు మంజూరు కాగా, అందుకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొండ రమేశ్ గౌడ్, నాయకులు బట్టు రాజు, అందె సురేశ్, నిమ్మల బాబు, మొగుల్ల గోపాల్, పెంజర్ల నారాయణయాదవ్, ఎండీ సద్దాం, పాశం దేవరెడ్డి, తీగల ప్రకాశ్, పాటి దేవయ్య ఉన్నారు.

బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట, మార్చి 28 : మండలంలో కందికట్కూర్ ఎస్సీ కాలని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండలంలోని పొత్తూరు గ్రామంలోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు సేవలపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ లింగంపల్లి రామకృష్ణ విద్యార్థులకు బ్యాంకు చేస్తూ విధులు, పొదుపు వినియోగం, జమా ఖర్చులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు నూతనంగా ఖాతాలను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు ఉన్నారు.

సిబ్బందిని నియమించి.. పనిభారం తగ్గించాలి

దవాఖాన సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కలెక్టరేట్, మార్చి 28 : జిల్లా ప్రభుత్వ దవాఖానలో పడకలకు అనుగుణంగా సిబ్బందిని నియమించి, పని భారం తగ్గించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో దవాఖాన సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణకు సిబ్బంది వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ, దవాఖానలో 330 పడకలకు వైద్య సేవలు అదజేస్తున్నారని, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డు సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. 100 పడకులకు 45 మంది చొప్పున దాదాపు 150 మంది కార్మికులు పని చేయాలి కాని, ప్రస్తుతం కేవలం 77 మంది కార్మికులతో మాత్రమే పని చేయించడంతో కార్మికులకు పని భారం పెరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నాలుగు నెలల క్రితం సిబ్బందిని నియమిస్తామని అధికారులు చర్చలు జరిపి, 15 రోజుల వరకు సిబ్బందిని నియమిస్తామని చెప్పారన్నారు. కాని, ఇప్పటికీ నాలుగు నెలలు గడుస్తున్నా సిబ్బందిని నియమించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బెజుగం సురేశ్, కార్మికులు పద్మ, భాగ్య, లత, సుజాత, జయ, లక్ష్మి, రాణి, సుజాత, పుష్పలత, ప్రసాద్, అంబయ్య, రజిత, మమత పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై చెత్త

గంభీరావుపేట, మార్చి 28: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఓ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయింది. అటుగా వెళ్తున్న పాదాచారులు, వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుధ్య సిబ్బంది చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

పేరుక పోయిన చెత్తాచెదారం

కార్మికులకు మెరుగైన వేతనాలు అందించాలి

- సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ నాయకులు

కలెక్టరేట్ ఏవో రాంరెడ్డికి వినతిపత్రం

కలెక్టరేట్, మార్చి 28 : ఉపాధి కోసం ఇచ్చిన ఇందిరమ్మ చీరెలకు కార్మికుల కూలీ నిర్ణయించకపోవడం అన్యాయమని, ఇందిరమ్మ చీరెలకు పవర్లూం, వార్పిన్, వైపని అనుబంధ రంగాల కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చేలా కూలీ పెంచి, నిర్ణయించాలి, లేకుంటే ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పవర్లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘంకు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం సిరిసిల్ల బీవై నగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవన్‌లో సీఐటీయూ పవర్లూం వర్కర్స్ యూనియన్, వార్పిన్ వర్కర్స్ యూనియన్, వైపని వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఉత్పత్తి చేస్తున్న ఇందిరమ్మ చీరెలకు సంబంధించి పవర్లూమ్ కార్మికులకు, వార్పిన్, వైపని కార్మిక అనుబంధ రంగాల కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చేలా ప్రభుత్వం కూలీ నిర్ణయించాలని ఏప్రిల్-1 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామని నాయకులు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐటీయూ పవర్లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిరిమల్లె సత్యం, వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కిషన్, ఉడుత రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

కలెక్టరేట్, మార్చి 28: పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధాబాయి, అధికారులు పాల్గొన్నారు.

రహదారిపై పడుకున్న వృద్ధురాలు

దీనస్థితిలో వృద్ధురాలు

- 15రోజులుగా రోడ్డు పక్కనే అభాగ్యురాలు
- సపర్యలు చేస్తున్న స్థానికులు

వేములవాడ, మార్చి 28 : పట్టణంలోని జాతరగ్రౌండ్ లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ఎదురుగా ఓ వృద్ధురాలు (70) 15 రోజులుగా దీనస్థితిలో రోడ్డు పక్కనే ఉంటున్నది. కనీసం మాట్లాడలేని పరిస్థితిలో ఉన్న ఆ అభాగ్యురాలికి ఉదయం, సాయంత్రం వేళలో స్థానికులు సపర్యలు అందిస్తున్నారు. ఆ వృద్ధురాలికి నా అనేవారు ఉన్నారో.. లేదో తెలియదు గానీ.. కనీసం దిక్కులేని పరిస్థితిలో ఉండడాన్ని చూసి దుర్మార్గమైన చర్యగా భావిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు కూడా తీవ్రం కావడంతో సదరు వృద్ధురాలిని దవాఖానకు తరలించి వైద్య సేవ లందించాలని కోరుతున్నారు.

పంచాంగ పుస్తకావిష్కరణ

సిరిసిల్ల టౌన్, మార్చి 28: దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం సిరిసిల్లలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ సలహా మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లో పుస్తక ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేసినున్నట్ల చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథిశర్మ, ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేశ్, గౌరవాధ్యక్షుడు కొండమాచారి, గోపాలకృష్ణమాచారి, రవికుమార్, సీతారాములు, మురళి, తదితరులున్నారు.

న్యాయవాదుల సంఘ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు

గాంధీ చౌక్, మార్చి 28: రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘ అధ్యక్షుడిగా జూపల్లి శ్రీనివాస్‌రావు శుక్రవారం విజయం సాధించారు. సిరిసిల్ల కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి 176 ఓట్లు పోలయ్యాయని, శ్రీనివాస్‌రావుకు 79, ప్రత్యర్థులు రమాకాంత్‌రావుకు 56 ఓట్లు, రమణారెడ్డికు 41 ఓట్లు వచ్చినాయి. 23 ఓట్ల ఆదిక్యంతో శ్రీనివాస్‌రావు గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా తంగళపల్లి వెంకటి, సంయుక్త కార్యదర్శిగా గాజుల రాజమల్లు, మహిళా ప్రతినిధిగా మందపుష్పలత, ఉపాధ్యక్షుడిగా సజ్జనం అనిల్, కోశాధికారిగా వేముల నరేశ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా రమేశ్, గ్రంథాలయ కార్యదర్శిగా శరత్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు సురభి సత్యనారాయణ, జగ్గారావు వ్యవహరించారు. కార్యవర్గాన్ని న్యాయవాదులు అభినందించి సన్మానించారు.

అనుమానితుని పట్టుకొని చెట్టుకు కట్టేసిన మున్సిపల్, ఆలయ కాంట్రాక్టు ఉద్యోగులు

దొంగను బంధించి.. పోలీసులకు అప్పగించి

వేములవాడ, మార్చి 28 : పట్టణంలోని రాజన్న ఆలయం, మున్సిపల్ కార్యాలయానికి చెందిన ఎలక్ట్రికల్ వైర్‌ను చోరీ చేస్తూ పట్టుబడ్డాడు. మున్సిపల్, రాజన్న ఆలయ కాంట్రాక్ట్ సిబ్బంది ఆయనను చెట్టుకు కట్టేసి చితకబాదారు. కొంతకాలంగా వైరును కట్ చేస్తూ స్థానికంగా విక్రయిస్తున్నాడని, శుక్రవారం కూడా దొంగలిస్తుండగా, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. సదరు అనుమానితుడు కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంగా నిర్ధారించారించినట్లు తెలిపారు.

వేములవాడ కోర్టులో ఎన్నికల సందడి

వేములవాడ, మార్చి 28: వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల అధికారి గోపికృష్ణ శుక్రవారం విడుదల చేశారు. ఏప్రిల్ 2న నామినేషన్ల స్వీకరణ, 4న నామినేషన్ల పరిశీలన, 7వ తేదీన నామినేషన్ల ఉపసంహరణలు, అదే రోజున పోటీలో ఉండే అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. 9వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

వైద్య ఉద్యోగుల దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ, మార్చి 28 : వేములవాడ ఏరియా దవాఖానలో ఖాళీగా ఉన్న వైద్య నిపుణుల ఉద్యోగాలను కాంట్రాక్టు పద్ధతిలో నియమించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ పెంచలయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో వేములవాడ ఏరియా దవాఖానలో స్త్రీ వైద్య నిపుణురాలు 2, జనరల్ డ్యూటీ డాక్టర్లు 3, గంభీరావుపేటలో జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్య నిపుణుల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిన నియామకానికి కలెక్టర్ ఏప్రిల్ 2వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

అర్హులైన దళితులకు డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్

మాట్లాడుతున్న మూశం రమేశ్

కలెక్టరేట్, మార్చి 28 : పట్టణంలోని శాంతినగర్లో నిర్మించిన డబుల్ బెడ్రూంలు పాడైపోతున్నాయని.. అర్హులైన దళితులకు వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్లలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూశం రమేశ్ మాట్లాడారు. కేసీఆర్‌నగర్ డబల్ బెడ్రూంలో ప్రభుత్వం ఎంక్వేరీ నిర్వహించిన సందర్భంగా ఎన్ని డబుల్ బెడ్రూంములు అనర్హులకు కేటాయించినవి గుర్తించినవి, వాటిని వెంటనే పంపిణీ చేయాలన్నారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోడం రమణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ పాల్గొన్నారు.

రూ. కోటి చెల్లించిన కాంట్రాక్టర్

- మరో రూ. 6 కోట్లు బకాయి

వేములవాడ, మార్చి 28 : రాజన్న ఆలయానికి తలనీలాల కాంట్రాక్టర్ రూ. కోటి బకాయిని చెల్లించారు. తలనీలాల సేకరణ హక్కులు పొందిన కాంట్రాక్టర్ ఇటీవల రెండున్నర కోట్ల రూపాయలు చెల్లించి, డిసెంబర్ నాటికి నిల్వ ఉన్న తలనీలాలను రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పొందిన విషయం తెలిసిందే. అయితే స్వామివారికి బకాయి పడిన ఏడు కోట్ల రూపాయలను వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు చెక్కులను అందజేశాడు. మార్చి 28న రూ. కోటి, ఏప్రిల్ 10న కోటి, ఏప్రిల్ 11న కోటిన్నరతో కలిపి మూడున్నర కోట్లు, మిగిలిన మరో మూడున్నర కోట్ల రూపాయల మొత్తాన్ని జూన్ నుంచి చెల్లిస్తానని రాష్ట్ర ఉన్నలాధికారుల వద్ద కాంట్రాక్టర్ హామీ ఇచ్చాడు. ఏప్రిల్ 12తో సదరు కాంట్రాక్ట్ గడువు ముగుస్తుంది. అయితే కాంట్రాక్టర్ ఇచ్చిన హామీలో భాగంగా ఒక రోజు ముందే తమకు నగదు బదిలీ చేశాడని, రాజన్న ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. స్వామివారికి రావాల్సిన మిగతా మొత్తాన్ని కూడా తీసుకుంటామని తెలిపారు.

ఫార్మర్ రిజిస్టర్‌పై రైతులకు అవగాహన

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ముస్తాబాద్, మార్చి 28 : మండలంలోని చీకోడు గ్రామ రైతువేదిక, మోహినికుంట పంచాయతీలో 'ఫార్మర్ రిజిస్టర్'పై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ఏడీఏ రత్నాకర్, ఏవో రెబల్సన్, టెక్నికల్ ఆఫీసర్ చిరంజీవి, ఏఈవో నరేశ్ అవగాహన కల్పించారు. ఫార్మర్ రిజిస్టర్ అంటే ఏమిటీ అనే దానిపై వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

సొసైటీలకు కొనుగోలు బాధ్యతలివ్వాలి

సమావేశంలో పాల్గొన్న పాలకవర్గం, రైతులు

ఎల్లారెడిపేట, మార్చి 28 : ప్రాథమిక సహకార సంఘాలకు సైతం ధాన్యం కొనుగోలు బాధ్యతలను అప్పగించాలని పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వార్షిక ఆదాయ, వ్యయాలపై వివరాలు తెలిపారు. రైతులు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకటనర్సింహారెడ్డి, కోనేటి ఎల్లయ్య, సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి, నర్సయ్య, గండ్ర ప్రభాకర్ రావు, సతీశ్‌రెడ్డి, సీఈవో కిశోర్‌కుమార్ సిబ్బంది ఉన్నారు.

కరెంట్ మోటర్ల సర్వీస్ వైర్లు అపహరణ

ముస్తాబాద్, మార్చి 28 : మండలకేంద్రంలోని వ్యవసాయ పొలాల వద్ద బోర్‌బావులకు ఉన్న కరెంట్ వైర్లు దుండగులు చోరీ చేశారు. కాగా, శుక్రవారం రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

కొదురుపాకలో చోరీ..

బోయినపల్లి, (వేములవాడ) మార్చి 28: మండలంలోని కొదురుపాక గ్రామంలోని జలజ ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం బాధితురాలు అవసరం కోసం బయటకు వెళ్లి వచ్చేసరికి ఇంట్లో దొంగలు పడ్డారని, ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. బీరువాలోని ఐదు తులాల తొమ్మిది గ్రాముల బంగారం, 24 తులాల వెండి వస్తువులను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

రైతు బిడ్డలు ఇండియన్ ఆర్మీకి ఎంపిక

కోనరావుపేట, మార్చి 28 : మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన రాగుల్ల తిరుపతి-గంగవ్వ దంపతుల కుమారుడైన రాగుల్ల వేణు ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తండ్రి వ్యవసాయం చేసుకుంటూ, తల్లి బీడీలు చూడుతూ వేణును కష్టపడి చదివిస్తున్నారు. వేణు కరీంనగర్‌లో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువగా, ఉద్యోగ ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఆర్మీలో అగ్ని వీరు ఉద్యోగానికి ఎంపిక కాగా, తల్లిందండ్రులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అరుణ, గ్రామస్తులు అభినందించారు.

కొండాపూర్ విద్యార్థి..

మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పోశవేణి అభినయ్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు ఎల్లయ్య-జ్యోతి వ్యవసాయం చేసూకుంటూ జీవనం సాగిస్తుండగా